


ప్రపంచంలోనే అతిపెద్ద
రాజ్యాంగం మనదే..



1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఈ రోజుకు గుర్తుగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. వాటిని అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రాజ్యాంగాన్ని రూపొందించారు. అనేక సవరణల తర్వాత 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండేళ్ల 11 నెలల 18 రోజులు పట్టింది. స్వాతంత్ర్యం తర్వాత 1950 జనవరి 26వ తేదీన భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించింది. అంతేకాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం ఉన్న దేశంగా భారత్ చరిత్రలోకి ఎక్కింది. అందుకే ప్రతి ఏడాది జనవరి 26న దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

కూకట్‌పల్లి జోన్ పరిధిలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం కనులపండువగా జరిగింది. ఎటు చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, కార్యాలయాలు, కాలనీలు, బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాన్యులు జాతీయ జెండాకు వందనం చేసి ప్రసంగించారు. డా. బీఆర్ అంబేడ్కర్‌తో పాటు అతడి బృందం రాజ్యాంగ రూపకల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిర్మాతను.. స్వాతంత్ర్య సమరయోధులను ఎప్పటికీ గుర్తించుకోవాలన్నారు. వారి త్యాగఫలితమే మనము స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


కేపీహెచ్‌బీ కాలనీలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణారావు, బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష


బీజేవైఎం కార్యాలయం వద్ద చిన్నారులతో కలసి జెండావందనం చేస్తున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులు కన్నె ప్రకాశ్


మూసాపేటలోని పంచశీల్ పాఠశాలలో..


వివేకానందనగర్ కాలనీ భాష్యం పాఠశాలలో..


మూసాపేటలోని కిడ్డీ మౌంట్ లిటేర స్కూల్‌లో...


గణతంత్ర దినోత్సవ ర్యాలీలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తదితరులు


కేపీహెచ్‌బీ రోడ్ నం.1లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్‌లు, తదితరులు


కేపీహెచ్‌బీ రోడ్ నం.1లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ల


జాతీయ జెండాను ఎగురవేసిన జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్


ఓల్డ్‌బోయిన్‌పల్లి బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద వేడుకల్లో కార్పొరేటర్ నర్సింహయాదవ్


కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సీఐ, డీఐ, ఎస్సై, కానిస్టేబుళ్లు, సిబ్బంది


బాలనగర్ పారిశ్రామిక వాడలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఐ సురేష్


వివేకానందనగర్ ఆటోస్టాండ్ వద్ద శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


ఎల్లమ్మబండ చౌరస్తాలో జెండాను ఎగరవేసిన ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



బీఎస్‌కాలనీలోని షైనింగ్ సీడ్ పాఠశాలలో జరిగిన వేడుకలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు


రెయిన్‌బో విస్టాస్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్‌డీఓ శాంఖరి, అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి


బాలాజీనగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి కాంతారావు


శ్రీవివేకానందనగర్ చౌరస్తాలో వీ–టీం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు


మూసాపేట చౌరస్తాలో.. మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


మోతీనగర్ వార్డు కార్యాలయంలో జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్


కూకట్‌పల్లి కోర్టులో జెండాను ఎగురవేసిన బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు


గణతంత్ర వేడుకల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు


గణతంత్ర దినోత్సవంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు


పీజేఆర్‌నగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న మారెళ్ల శ్రీనివాసరావు, శశిధర్, తదితరులు


వెంకటేశ్వరనగర్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు


జాతీయ జెండాను ఆవిష్కరించిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్


అడ్డగుట్ట సొసైటీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు


కూకట్‌పల్లి రామాలయం వద్ద జెండా వందనం చేస్తున్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు


కేపీహెచ్‌బీ కాలనీ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శేరి సతీష్‌రెడ్డి, తదితరులు


బాలాజీనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు ఐస్‌క్రీం వెంకట్‌రెడ్డి తదితరులు


అల్లాపూర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి రమేష్ తదితరులు


అంజయ్యనగర్‌లో కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, అమూల్య జెండా వందనం చేస్తున్న దృశ్యం


హస్మత్‌పేటలో జెండా వందనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కూకట్‌పల్లి: సాయినగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ నిలిపివేయనున్నట్లు వసంత్‌నగర్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

- ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీ, సీబీసీఐడీ కాలనీ, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–2లో, గోకుల్ ప్లాట్స్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు.
- డీమార్ట్ ఫీడర్ పరిధిలోని బీఎస్‌ఎన్‌ఎల్ క్వార్టర్స్, ఫిష మార్కెట్ ప్రాంతం, ఎన్‌ఎస్‌ఎల్, డిమార్టు ప్రాంతాల్లో మధ్యాహ్నం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు.
- ఇందు ప్రాజెక్టు ఫీడర్ పరిధిలోని కేపీహెచ్‌బీ ఫంక్షన్‌హాల్, ఈడబ్ల్యూఎస్, ఎంఐజీ 600 నుంచి 935, టెంపుల్ బస్‌స్టాప్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

కైత్లాపూర్ ఫీడర్ పరిధిలో..

మూసాపేట: కైత్లాపూర్ ఫీడర్ పరిధిలోని కైత్లాపూర్, సఫ్దార్‌నగర్, యూసఫ్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. అదే విధంగా ఇందు విల్లాస్, ఇందు అపార్టుమెంట్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్ర 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శంకర్ తెలిపారు.

పద్మావతి, హెచ్‌ఎంటీ ఫీడర్ల పరిధిలో...

భాగ్యనగర్‌కాలనీ: పద్మావతి ఫీడర్ పరిధిలోని పద్మావతి ప్లాజా, భాగ్యనగర్ కాలనీ, కేఎస్ బేకరీ లైన్, సాయిబాబా ఆలయం భాగ్యనగర్ కాలనీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు.

- హెచ్‌ఎంటీ ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ ఫేజ్ 2, ప్రతిమ ఆసుపత్రి, శివపార్వతి థియేటర్ వెనుక వైపు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.39 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

భారత రాజ్యాంగ ప్రచార రథయాత్ర


రథయాత్రలో పాల్గొన్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

కూకట్‌పల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించేందుకు భారత రాజ్యాంగ ప్రచార రథయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమం కూకట్‌పల్లి వై జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై దయార్‌గూడ, ప్రకాష్‌నగర్, ఇందిరానగర్, రాజు కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్, ఆల్వాల్‌లోని ఇంద్ర నగర్, కణాజిగూడ, యాదమ్మ నగర్‌లలో పర్యటించి ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ మహరాజ్, బాలానగర్ మండల అధ్యక్షుడు కోల పరుశురాం, సంద్ర సునీల్‌కుమార్, వెంకట్, రాజు ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, రవి, సింగూరు పాండు, ఎడ్ల ప్రభాకర్, శ్రీనివాసులు, శ్రీనివాస్, ఎం.రాజు, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శెట్టిబలిజ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి శెట్టి బలిజ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం జరిగింది. చెల్లుబోయిన రమేష్, బాలయోగి, మృత్యుంజయరావు, గుత్తుల మీరాకుమార్, వాసంశెట్టి రాజబాబుల ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి సంఘ సభ్యులు హాజరయ్యారు. అధ్యక్షుడిగా చెల్లుబోయిన కొండలరావు, జనరల్ సెక్రటరీ కూడిపూడి మోహనరావు, ట్రెజరర్ రాంప్రసాద్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాస్, వీవీఎస్ మూర్తి, పంతులు, బోసు తదితరులు హాజరయ్యారు.

సొంతగూటికి చున్నూ పాషా

మూసాపేట: బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు చున్నూ పాషా శుక్రవారం ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక రిప్రజెంటేటివ్ మల్లు రవి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చున్నూ పాషాకు మల్లు రవి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. చున్నూ పాషాతో పాటు నర్సింహా, టింకు, గోపాల్, చైతన్య, వహీద్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చున్నూ పాష మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్, తూము సంతోష్, సతీష్ గౌడ్, సచిన్, సుధాకర్ రెడ్డి, సునీల్, నరేష్, నహీం, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

మోతీనగర్: అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని.. రక్తందానం ప్రాణదానంతో సమానమని నీలిమ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నీలిమ ఆస్పత్రి ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు దశాబ్దాలుగా ప్రతి సంవత్సం గణతంత్ర దినోత్సవం రోజు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నీలిమ, వైద్యులు శ్రీ తేజ, నవీన్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన


హస్మత్‌పేటలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో జెండా వందనం చేస్తున్న డాక్టర్లు



ఓల్డ్ బోయిన్‌పల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లి పారా మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. అందె సుధాకర్ ఆధ్వర్యంలో హస్మత్‌పేటలో నిర్వహించిన ఈ శిబిరాన్ని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్‌రావుతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేర్, అగర్వాల్ ఐ, క్లోవ్ డెంటల్ ఆస్పత్రులు వైద్యులు స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ అందె సుధాకర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పారా మెడికల్ అసోసియేషన్ నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నరేందర్‌గౌడ్, సయ్యద్ ఏజాజ్, ఖదీర్, బుర్రి యాదగిరి, మక్కాల సత్యనారాయణ, బల్‌రాజు, నాగేష్, చందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.